


# "లాల్ రుమాల్"

రచన:
'విశారద'

ఆవిడ చూడ్డానికి తురుఫ్ ఆసులాగుంది. జడని జలపాతంతో పోల్చవచ్చు. ఆమె లావణ్యసీమల యెత్తు వల్లాలు లోపలవూరుతున్న వూహాపరంపరలకు దుందుడుకు లాడుతున్నాయ్. క్లుప్తంగా చెప్పాలంటే అంతెందుకు?... అజంతా శిల్పాలకొక సవాల్ ఆమె అందం.

మేమిద్దరం కూర్చున్న బస్సుకంటె రెట్టింపువేగంతో నా ఆలోచనలు కూడా పందెం గుర్రాలయ్యాయి. మాతనువులు అప్పుడప్పుడు రాపాడుకునేటంతలోనే మా చూపులు గొలుసు కట్టులయ్యాయి.

"టికెట్‌ప్లీజ్..." అంటూ కండక్టరు కంచుకంఠం వాగింది. యిచ్చిన నోటులోనే రెండు టికెట్లూ మినహాయించి మరీ యిచ్చేశాడు. అబ్బ... అదంతా నింక కలలాగా జరిగిందనుకోవాలి గాని యిప్పుడు కాగితాలమీద కలంపెడితే సాగుతుందా!... తల్చుకుంటే పళ్ళు జలదరిస్తుంది. క్షణంలో నగంసేపు...అంతే అందులోనే కొన్ని కామాలు...కొన్ని ఫుల్‌స్టాపులు ఎంత ఇది?

* * *

అప్పటికి నాజీవితమనే గడియారంలో పదిఘంటలైంది. చదువుకు స్వస్తి చెప్పిన తర్వాత వుద్యోగాన్వేషణలోనే దినాలు సిగరెట్టుపీకల్లాగ అంతమయ్యేది. దరఖాస్తులు వ్రాస్తే దస్తూరీ కుదురుతుండిగాని దర్జాగా వుద్యోగం వస్తుందా,?...అయినా జీవిత బాటమీద జగన్నాథ రథచక్రంలా దొర్లిపోతూనే వున్నా...

...సరిగ్గా ఆదేరోజుల్లోనే జరిగిందిది' ఏమంటే, వుద్యోగాలకోసం నసీబు యెలావుందో తెలియకుండా అల్లాడే నాకు మాపెదమేనమామ పినతండ్రి కొడుకొహడు వెలుగు చూపించాడు. అసలింతకీ యేదియెలా కలసిడావాలో అలాగరావాలిగాని మనం బురద రాసుకొని దొర్లితే మాత్రం అంటుతుందా?...

"ఏరాబ్రదర్ మరీమజ్నూగా తయారవుతున్నావ్..." అంటూ వాడె ఆరంభించాడు. షార్క్‌స్కిన్ సూట్‌లో నాడు కనిపించే సరికల్లా నేనే బిత్తరపోయాను. ఎందుకంటే నిన్నటిదాకా వాడొక నిరుద్యోగి పిశాచం.

"ఆదిసరెలేగానీ..." అంటూ అనుమానంగా వాణ్ణొకమారు కలయచూసి "...మిస్టర్‌చారీ ... యేమిటీ జీను, వేసావ్...ప్రైవేట్ డిటెక్టివ్ లాగ..." అన్నాను. మావాడికి ఆకథలపిచ్చి తగు మోతాదులోవుంది లెండి.

"గూస్" హాస్యాలుకట్టిపెట్టి ముందు నేను చెప్పినట్టుచెయ్యి...అలాగయితే నువ్వు యీక్షణంలో గెజిటెడ్ ఆఫీసర్ అవుతావ్..." మావాడుమైరు దించేస్తున్నాడు.

"...హా!విధి...నీవు అగ్నిలో దూకమన్ననూ దూకెదనుగాక యేలాయినా వుద్యోగం పురుషలక్షణం అన్నారు పెద్దలు, అవొక్క పురుషలక్షణమూ లేని నేను పరాధీనను..." డ్రామెటిక్‌గా జవాబుచెప్పాను, అంతటితో మావాడి వళ్ళమండి జేబులోనుంచి ఒకకార్డు తీసి "నేనిప్పుడు టైపిస్ట్‌గా సెలెక్టు చేయబడ్డాను, ముందు నీ భవిష్యత్తుని coquer చెయ్యాలంటే యీసలహా పాటించు, "పాటియాలానుంచి పట్టు రుమాలు తెప్పించుకో. అదే అన్ని కోర్కెలను తీరుస్తుంది...యంత్ర మహత్యం అందులో కట్టుదిట్టంగా వుంది. ఎదుటివాడికి చూపించడమే మనపని, మిగతాపని అదేచేసుకుంటుంది... నీకుయిందులో అనుమానం వద్దు. గర్భశత్రువుకి చూపించు...నీకు దండంపెడతాడు. నాస్తికుడు పిండం పెడతాడు. పెంకి భార్యలు, వినిపించుకోని ప్రేయసులు యింకా యెందరెందరో దగాపడిన తమ్ములందరూ తమ బాధల్ని యీవిధంగా తీర్చుకొంటున్నారు. యిందులో కష్టంయేమీ లేదు. ఎదుటివాడికి చూపిస్తే సరి, ఛస్తే నిన్ను వదలడు ..." అంటూ ఉపన్యాస ఫక్కీలో బండినడిపించి ఠక్కున బ్రేకువేసాడు.

...నవ్వాలో, నమ్మాలో నాకు అర్థం కాలేదు. ఇదికూడా ఒక ప్రయత్నమే: మనకేంపోయింది?" అధికార్లకి లంచా

లివ్వడంకన్నా కించిత్ లాభసాటిగానే వుంది. అదిగాక యీ యత్నంవిఫలం అయితే ఖర్మసుకొని వూరుకో వచ్చును గాని మరెవడికీ తెలీదు. యిలా తైపారువేసుకుంటూండగానే—

"...నీదగ్గర డబ్బు పుచ్చుకుంటా్రనా..." వాడే అందుకున్నాడు. "నీపని జరిగితే నూరు రూపాలియ్యాలి రోయ్" అంటూనే నాచేతిలో సదరు రుమాల్‌నుంచి వీధిలోనుంచి యెవరో అమ్మాయ్ వెడుతూంటే దాటేశాడు.

* * *

వాడునోట్లో యెవడున్నాడోగాని అనుకున్నట్టూ అవుతూంది. వారం తిరక్క పూర్వమే యింటర్వ్యూకి రమ్మని నాకొక కార్డువచ్చింది, దివ్యసీమల్లో విహరించే వొక అప్సరకన్య నాపాదాల ముందు మోకరిల్లి నా అనురాగ వీక్షణాలనర్థిస్తున్న దేమో ననిపించి క్షణంసేపు భ్రమసిపోయాను... దాన్ని చూసి...

ఆరోజు రానేవచ్చింది, ఠంచన్‌గా తయారై సర్టిఫికెట్లతోసహా బయల్దేరాను. శకునానికి తగిన ప్రాధాన్యమిస్తూ, నా అలంకరణలో ప్రత్యేకతేమైనా వుంటే మారువాడి తప్పేగాని నేను మాత్రం వేషంవేసిన వాడిలాగునే వున్నాను. ఆదినం మాత్రం చెప్పుకో తగ్గదే, ... బస్సు సరిగ్గా వచ్చింది, యిద్దరినే, యేక్కించాడు. ఆమె... నేను, నిర్ణయించినస్థలం యిరుకైనా దూరం పోవాలికాబట్టి యిద్దర్నీ స్థలాన్ని పంచుకొని కూర్చోమన్నాడు కండక్టర్ బాబు.

జేయిలోని వక్కపొడిని నోటికందిస్తూనే ఆవిడమొగం వంకచూసేను. ఆమెచూపులు నా కళ్ళకు బేడీలు వేసాయ్, మరొక్కమారు చూసేనరికల్లా కొరడా ఝళిపించినట్టుంది ఆ చూపుల్లో, అందుకనే'నయనంప్రధానం' అన్నాడు శాస్త్రకారుడు.

ఆతర్వాత గ్రంథం యేమిటి జరుగుతున్నదో మీకిదివరకే తెలుసు, కొంతసేపటికల్లా టికెట్లు యిద్దరికీ నావద్దనే వసూలు చేయబడ్డాయి, ఆబుగ్గలు సిగ్గుతో కందాయి.

లేతనీలం రంగు సిల్కుచీరలోనించి అస్పష్టంగా అగుపిస్తూన్న సింధూరవర్ణ జాకెట్‌లోంచి ఆమె యౌవనం బుసలు కొడుతూంది, మిత్రుడిచ్చిన రూమాల్‌కి ఆమెనేబలి వేద్దామనిపించే నాలోని కుతూహలం గంతు వేసింది.

షోకుగా ముఖాన్నితుడుచుకుంటూన్న చేతిలోని రుమాలు గాలి అదటుకి ఎగిరి ఆమె వడిలో పడిపోయింది...తర్వాత క్రిందకు జారింది. ఆమె ఖంగారులో; పాపం, ఆవిడ మంచి దానిలాగుంది. కష్టపడి వంగి తీస్తున్నంతసేపూ నా కళ్ళు ఆమె నొక నెలవంకతో పోల్చుకొన్నాయ్. వంగినప్పుడు ఆమె ఎత్తయిన వక్షోజాలమీద బిగుసుకు పోయిన పైటమీద హరివిల్లులు విరిగేయి.

రుమాలుకొక వ్యక్తిత్వాన్నిచ్చానిప్పుడు, వుద్యోగం అయ్యాక యీవిడని యెలాగైనా పెళ్ళి చేసుకోవాలనిపించింది.

* * *

కొంపమునిగినట్టు బస్సు డిగవల్సినస్థలంవచ్చింది. ఆమెకూడా కొంత దూరం నన్నునుసరించినా జనంరద్దీలో యెడమయ్యాం, తర్వాత ఆమె కనుపించక పోయేసరికల్లా ఆనీరసాన్ని తట్టుకోడానికి కాఫీ సేవించవలసి వచ్చింది, హోటలులో దూరి పని పూర్తిచేసి తిన్నగా అఫీసర్ బంగళాలోకి దారితీసా, రుమాలు గాలిలో తేల్చి ఆడిస్తూ.

ఎవరనుకున్నాడో ఏమోకాని, లోపలి వరండాలో కునికిపాట్లు పడుతున్న అఫిసరుగారి ప్యూన్ నాజోళ్ళ చప్పుడుకి వులిక్కిపడిలేచి కంగారుగా నిల్చున్నాడు సముద్రపు వొడ్డునుంచి వస్తున్న గాలికి నా చేతిరుమాలు రెప, రెపలాడుతూ ఎంతగానో మెరసి పోయింది.

"అయ్యగారిప్పుడే లోపలికి వెళ్ళారు అలాకూర్చోండి..." అంటూ కుర్చీ చూపించినా బల్లమీదనే కూర్చున్నాను. అంతలోకే లోపునుంచి యెవరో వస్తూన్నట్లయితే లేచా.

అయనరానే వచ్చాడు. ఠీవిగా చుట్టకాలుస్తూ సీటు చూపించి...


"అయామ్ సారీ..." అంటూ ఆరంభించాడు. మాటల్లోని పలుకులు నాకు అనుకూలంగానే వున్నాయ్. భసాపంకం లేకపోయినా ముఖంచెమర్చింది నాకు. అతనికి చూపిస్తూనే రుమాలుతో తుడుచుకున్నా. ఆయన మాత్రం మౌనంగానే వుండిపోయాడు.

ఫైలులోనున్న సర్టిఫికెట్లన్నీ తీసి. అతనిముందు నుంచాను. చొరవచేసుకున్నా రుమాల్ అనే మంత్ర దండం నాదగ్గరున్న ధీమాతో

"అయామ్ వెరీసారీ...నీదరఖాస్తుకి ముందుగానే యీ వుద్యోగం వొక అమ్మాయికి యివ్వాబడింది," అనబోయి నోరు కరచుకొన్నాడు. వెంటనే నా పాదాలక్రిందనున్న భూమి బల్ల చెక్కలా పడినట్టు అనిపించిందినాకు. తలపెట్టిన వశీకరణరుమాలు చెయ్యి లేదంటే నిజానికి యేడుపువచ్చింది.

బహుశా దృష్టిదోషంలో అనింది కాదనుకొని మళ్ళీ దగ్గరగావెళ్ళి అతని కళ్ళదగ్గరగా పెట్టి "... యీ మారు చెప్పండి..." అన్నాను గట్టిగా రెండు సార్లు

హత్యచేస్తా ననుకున్నాడో యేమో "కెవ్వున" అరుస్తూ కుర్చీవెనక్కి జార గిల పడ్డాడు. నాకేం చెయ్యడానికి తోచక అటూ, యిటూ చూసేటంత లోనే "ఆవిడ" లోపల్నుంచి వస్తూ "బాబాయ్" అంటూ నన్ను చూసి వెనక్కి తగ్గింది. నౌఖరీకి స్పృహ లేనే లేదు.



"మరొక్క క్షణంగాని అక్కడుంటే కృష్ణజన్మస్థానమే కలగొచ్చు అని కంగారుగా వీధిలోకి దూసుకుపోయా.

బస్సు రావడానికింకా పావుఘంట టైముంది. అదృష్టంమనల్ని వెతుక్కు రావాలిగాని, నా తెలివితక్కువ కొద్దీ పరుగెత్తుతే ముఖుకులు బ్రద్దలవక మానవు, యీ జరిగిన సంగతి కాని తెలిస్తే యెంరో అక్కర్లేమమా ఆచారి గాడి వ్రాస్తాడు "ఒంత్రగుప్తక"... కథా రూపంలో.

చదువుకున్నదంతా మరచిపోయినా బాగుండు ననిపించింది. ఎందుకంటే విజ్ఞానం యెక్కువైన కొద్ది సంస్కారం అలవర్చుకుని, కోరికల్ని సున్నితంచేసి తగిన వుద్యోగం దొరక్కపోతే గబ్బిలం లాగ జీవించడం దుర్భరంకదూ!... పశుతుల్యులు అనబడేవారి సదుపాయాలు పొదుపుగా వాడుకుంటూ యితర చింతలు పెట్టుకోకుండా కాలాన్ని హాయిగా గడిపేస్తారు

ఇట్లాంటి ఆలోచనలతోనే నా బుర్ర వేడెక్కిపోతూంది.

"ఏమండీ ... మీప్రవర్తన చాలా వింతగా వుందే..." అంటూ ఆవిడ రాగయుక్తమైనకంఠం లోనుంచి యీ మాటలు వచ్చేవరకూ నేనీలోకంలో లేను, బాధగా ఆమెకళ్ళలోకి చూసాను మాట్లాడలేక నేరంచేసినవాడిలాగ.

"ఇడిగో మీ రుమాలు, నామాట విని మీరిక్కడనుంచి వేగిరం దాటెయ్యండి లేకపోతే ఆ మా చిన్నన్నగారు పోలీసులతో మీకోసం తిరుగుతున్నారు"

అంటూ ఆమె సానుభూతితో హెచ్చరించింది నిజమే, ఘనట్టుండి ముఖం మీద గుడ్డలు పడేస్తే యెవో నేరంచెయ్యడానికి వచ్చినట్టేకదూ అనిపిస్తుంది.

"...నన్నర్థం చేసుకుంటే మీరిలా అనుకోరు ..." అంటూ మొదటినుంచీ ఆ జరిగినకథనంతా పూసగ్రుచ్చినట్టు చెప్పాను ఆమెకి, ఆమె అంతావిని ఫక్కుననవ్వింది. అప్పుడామె లేబుగ్గల లొత్తులలో పండుకోవాలనిపించింది నాకు.

— కాని యీనిరుద్యోగి కాతాహతు లేదు. జీవనసంధ్యాలాగంలో దీనంగా కనుపించే వూహాశిధివాలు యెవరిక్కావాలి?... ఎండమావుల్లోనే నాదాహం తీర్చుకోవడం.

"మీరీ వుద్యోగానికింతగా ప్రయత్నించేరని తెలుస్తే నేను వచ్చేదాన్నికాదు. అసలునాకు వుద్యోగం యెందుకూ అవసరంలేదు..." ఆవిడే ఆరంభించింది అమాయకంగా.

"...ఆయనెవరోకాదు. మాచిన్నన్నగారే. నేను బి. ఏ. ప్యాసై యింటిలో వూరికే కూర్చోడం యిష్టంలేక పెళ్ళి అయ్యేవరకూ వుద్యోగం చెయ్యమని నన్ను బ్రతిమలాడితే నేనీ వూరువచ్చి జాయిన్ అయినాను, మీ అవకాశం మీద దోపిడీ చేసాననుకోక క్షమించండి అంటూ ఆమె ఆప్యాయంగా అర్థించింది.

అప్రయత్నంగానే మా చూపులతోపాటు చేతులు కూడా కలసేయ్. అప్పటికే సాయంత్రం అవడంచాత బీచిలోకి దారితీసాం. ★



ప్రకాశ్‌వారి "రేణుకాదేవి మహాత్మ్యం"లో ఒక శృంగార దృశ్యం.